మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 18 మే 2024 పేజీలు 8

# ఎదురుచూపులు

- పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై నజర్
- ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ఢీ
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్‌యస్ ఢీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు ఇప్పుడు ఫలితాలకోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మహబూబ్‌నగర్‌లో ఖాళీ అయిన ప్రజాప్రతినిధుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు అధికార యంత్రాంగం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికతోపాటు మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికను నిర్వహించారు. తొలుత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 1472 మంది ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, బిఆర్‌యస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డిలు తీవ్రపోటీ పడ్డారు. నువ్వానేనా అనే రీతిలో జరిగిన ఎన్నికల్లో వాస్తవానికి బిఆర్‌యస్‌కు మెజార్టీ స్థాయిలో ఓట్ల సంఖ్యాబలం ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడం మేజార్టీ స్థానాల్లో ఈ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో బిఆర్‌యస్ నుండి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఈ పార్టీ కూడా ఖచ్చితంగా మేమే విజయం సాధిస్తాము అని ధీమాతో ఉన్నాము. ఇలా ఎవరికి వారుగా గెలుపు ధీమాలో ఉన్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియకు అనివార్య కారణాలవల్ల బ్రెక్ బడింది. తత్కాలికంగా ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నిలిపివేయడంతో ఈ ఫలితాలపై బిఆర్‌యస్ కాంగ్రెస్ పార్టీలు గంపెడంత ఆశలు పెంచుకొని ఎదురుచూపులు చూస్తున్నారు. కాగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ భారీగా జరగడంతో బిజెపి కాంగ్రెస్‌తోను భారీ అంచనాలు ఉన్నాయి. పోలింగ్ సరళిని బట్టి చూస్తే మేమే గెలుస్తామని ఇరు పార్టీల అభ్యర్థులు పార్టీల నాయకులు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఇచ్చేనేల 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పటికే ఈ రెండు పార్టీలపై భారీ అంచనాలు ఉండడంతో వారి వారి మద్దతు దారులు పెద్ద ఎత్తున బెట్టింగ్‌కు దిగినట్లు తెలుస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, కొడంగల్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, షాద్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలింగ్‌శాతం బాగానే జరిగింది. ఎమ్మెల్సీ ఫలితాల కోసం అటు జీవన్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకోసం చల్లా వంశీచంద్ రెడ్డి, డికె అరుణలు ఎంతో ఆశలతో ఎదురు చూపులు చూస్తున్నారు. ఎన్నికల్లో బాగా కష్టపడి పనిచేసినందున ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు విరామంలో ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పనులను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా




మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని

2లో

## అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి



కల్వకుర్తి మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైన ఘటన కల్వకుర్తి పట్టణంలో గురు వారం రాత్రి చోటుచేసుకుంది. కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన రాము (22) అనే యువకుడు నాగర్ కర్నూల్ రోడ్ లో గల వైన్ షాప్ వద్ద ఉన్న (స్ట్రీట్ లైట్) ఇనుప స్తంభానికి ఉన్న వేర్లు తేలడంతో అక్కడే నిలిపి ఉన్న రాము ద్విచక్ర వాహనానికి విద్యుత్ షాక్ రావడంతో రాము అక్కడికక్కడే మృతి చెందారు, మృతుని తల్లి జంగమ్మ కు ఒక కూతురు ఒక కొడుకు ఉన్నాడని, కూతురికి పెళ్లి అయిందని తెలిసింది, పెళ్లీడుకొచ్చిన కొడుకు రాము మృత్యువాత పాడడంతో తల్లి జంగమ్మ దిగ్భ్రాంతికి గురైంది, ఆ తల్లి చేసిన ఆర్తనాదాలతో అందరూ కన్నీరు మున్నీరయ్యారు, కల్వకుర్తిలో ఒక్కసారిగా విషాదఛాయలు అములుకున్నాయి, ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఏడి, ఏఈ కి సూర్య ప్రతినిధి చరవాణిలో సంప్రదించగా ఈ స్తంభానికి విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని, ఇది మున్సిపల్ కు సంబంధించిందని చెప్పడం జరిగింది,





●మున్సిపల్ కమిషనర్ కు సూర్యప్రతినిధి చరవాణిలో సంప్రదించగా మా కార్యాలయానికి రావాలి, వస్తానే సమాచారం ఇస్తాము,

మిగతా 2లో

## కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన
- పనుల జాప్యంపై అధికారులకు మందలింపు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండలంలోని రాణి పేట గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తాడ్పాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులకు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వడ్ల తేమశాతం తూకమును పరిశీలించారు తూకాలలో తేడా రావద్దని తెలియజేశారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల పరిశీలన..** అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు.వస్పుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంట గదులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం టాయిలెట్స్ ఎలక్ట్రిసిటీ పెయింటింగ్ గ్రీన్ చార్ట్ బోర్డ్ మేజర్ మైనర్ మరమ్మతులు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చెప్పటాల్సిన పనులను పరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజి పడద్దని పనులను నాణ్యతతో చేయించుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులె అన్నారు. పాఠశాలల్లో మంచి బ్రాండ్ ఉన్న కంపెనీల నాలుగు ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు పెట్టాలని సూచించారు పాఠశాలల్లో మిషన్ భగీరథ ద్వారా పిల్లలకు త్రాగునీరు అందేలా చూడాలన్నారు పాఠశాలల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. పాఠశాలలో తలుపులు కిటికీలు ఫ్లోరింగ్ తదితర వాటిని రిపేర్ చేయించుకోవాలని అన్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని చదువుతోపాటు పిల్లలకు ఆటపాటలలో ప్రాధాన్యత ఇవ్వాల ని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు జిల్లా విద్యాధికారి రవీంద్ర. తహసిల్దార్ రాజు నాయక్. ఎంపీడీవో గీతాంజలి. తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
18 మే 2024

## పనులను సకాలంలో పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన స్వశక్తి మహిళా సంఘాలకు సభ్యులను గుర్తించి స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్ఫాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని, త్వరితగతిన డెలీవరీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డి ఆర్ డి ఓ నర్సింగ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, పంచాయతీరాజ్ ఈ ఈ విజయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

(మొదటిపేజీ తరువాయి)

అని చెప్పడం జరిగింది, తీరా కార్యాలయానికి వెళ్లేసరికి నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయానికి కమిషనర్ వెళ్లారని తెలిసింది, బాధితుని కుటుంబాన్ని పరామర్శించడానికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కమిషనర్ కు చరవానిలో సంప్రదించగా ఆసుపత్రికి వస్తానని చెప్పి దాటేసే ప్రయత్నం చేశారు, 15 నిమిషాలు ఎమ్మెల్యే ఆస్పత్రిలో వేచి ఉన్న కమిషనర్ ఆసుపత్రికి రాలేదు, గంట తర్వాత మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఆసుపత్రికి వచ్చిందని తెలిసింది. ఇంత నిర్లక్ష్యంగా అధికారులు తీరు ఉంటే ఎన్ని ప్రాణాలు బలి గొంటారో అన్న చర్చ కల్వకుర్తిలో జోరుగా సాగుతుంది, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి, ఈ ఘటనపై కల్వకుర్తి పట్టణవాసులు మున్సిపల్ అధికారులపై సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు, నిర్లక్ష్యంగా వహిస్తున్న అధికారులు, తీరు మార్చుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని పట్టణ ప్రజలు హెచ్చరించారు, రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఔట్ సోర్సింగ్ ఖాళీల భర్తీకి 20న లాటరీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు ఔట్ సోర్సింగ్ ఖాళీల నియామకము కొరకు డాటా ఎంట్రీ ఆపరేటర్ - 11, ఆఫీస్ సబార్డినెట్ - 09, ల్యాబ్ అటెండెంట్ - 03, థియేటర్ అసిస్టెంట్ - 01 కోరకు ప్రకటన జారీ చేయగా, జోగులాంబ గద్వాల జిల్లా స్థానికులకు మాత్రమే పరిగణలోకి తీసికొని అర్హుల నుండి వచ్చిన దరఖాస్తుల వివరములు సంబంధించిన జాబితా క్రింది విధంగా విడుదల చేసినట్లు జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ = 672, ఆఫీస్ సబార్డినెట్ = 1483, ల్యాబ్ అటెండెంట్ = 201, థియేటర్ అసిస్టెంట్ = 14, చొప్పున మొత్తం 2370 సేకరించడం జరిగిందని, అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధించిన తుది జాబితా ఈరోజు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈనెల 20 తేదీన ప్రతి పోస్టుకు సంబంధించి లాటరీ ద్వారా పాత ఎంపిడిఓ కార్యాలయం, జోగులాంబ గద్వాల జిల్లా తీయడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని దరఖాస్తుదారులు గమనించగలరని ఆయన ప్రకటనలో తెలిపారు.

## రుణమాఫీ చేయకుండా పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు గుడ్డి గుర్రం పళ్లు తోమారా..!

**- కేసీఆర్ పాలనంతా అవినీతిమయం - వ్యక్తిగత ఆరోపణలు మాని అభివృద్ధికి సూచనలు ఇవ్వండి**

**- ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు కట్టుబడి ఉంది**

**- విలేకర్ల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ - సమన్వయకర్త లక్కాకుల సతీష్**




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతు సమస్యలే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా గుడ్డి గుర్రం పళ్లు తోమారా అని కేసీఆర్ పాలనలో రాష్ట్రమంతా అవినీతిమయం అయ్యిందని అందుకు గత డిసెంబర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గద్దెదించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ అన్నారు. శుక్రవారం నందిహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు మాని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు తెలంగాణరాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికను రూపొందించారని , ఆగస్టు 15 నాటికి తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని వారు తెలిపారు. రైతులకు ఇచ్చిన బోనస్, మద్ధతు ధర పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని , రైతులను తప్పుదోవ పట్టించి రాద్ధాంతం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ప్రతిపక్ష హెూదాలో ప్రభుత్వానికి విధానపరమైన సూచనలు, సలహాలు చేయాలని వారు హితవు పలికారు. బీఆర్ఎస్ పాలనలో వనపర్తి మున్సిపాలిటీ అవినీతిలో కూరుకుపోయిందని వారు విమర్శించారు. వనపర్తిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, విచారణ జరిపి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని, జూన్ 6వ తేదీ తరువాత ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మాల వెంకటేష్, నక్క రాములు, సత్యం సాగర్, కాంగ్రెస్ నాయకులు హరి, వినోద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను సన్మానించిన క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు




**అచ్చంపేట మేజర్‌న్యూస్:** క్లాస్మేట్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను క్లాస్మెట్ క్లబ్ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షుడు పెద్ది మురళి మాట్లాడుతూ నర్స్ డే సందర్భంగా క్లాస్మెట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్లాస్మెట్ క్లబ్ నిరుపేదలకు విద్యను అందించడంలో సహాయ పడి వారి యొక్క ఉన్నత భవిష్యత్తుకు తోడ్పడుతుందని అన్నారు. నర్సులు ఆపదలో ఆసుపత్రికి వచ్చే వారిని హక్కును చేర్చుకొని వారికి సరియైన వైద్యం అందించి వారిని సంతోషంగా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యేవరకు నర్సులు అందించే సేవలను ఆయన కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సులను వైద్యులను శాలువాతో సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధులు బంధం పరమేశ్వర ప్రసాద్, కటకం వెంకట్ రాజ్, అచ్చంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారి కొత్ర రమేష్, గోపాల్ నాయక్, పోల సాయిరాం, వైద్యులు డాక్టర్ తరుణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, మాణిక్యమ్మ, అమీనా బేగం, శ్వేత, చందన, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యం

**- రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో విప్లవాత్మకంగా ఉందని, కాంగ్రెస్ పార్టీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలదని దేశ ప్రజలు విశ్వ సిస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రాయబరేలి నుంచి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమీ విజయం సాధిస్తుందని, ఎన్డీయే కూటమీకి ఓటమి ఖాయమని ఆయన అన్నారు. యువనేత రాహుల్ గాంధే దేశ ప్రధాని అవుతారని రాయబరిలో ప్రచారం చేస్తున్న తమకు స్థానికులు బ్రహ్మారథం పడుతున్నారని ఆయన వెల్లడించారు. ఇప్పటికే బ్యాంకుల, విమానాశ్రయాలను, విద్యా వ్యవస్థలను ప్రైవేట్ పరం చేశారని, బీజేపీ అధికారంలోకి వస్తే అంతా ప్రైవేటుపరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రైతాంగానికి వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. ఈ దేశ ప్రజల మనోభావాలకు, ఆకాంక్షలకు అనుకూలంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి భారీ మెజారిటీతో గెలుపొందుతారని, అదే ఉత్సాహంతో రాహుల్ గాంధీ గెలుపు కోసం రాయబరేలి వచ్చామని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు పాల్గొన్నారు.

## లింగాలలో అలరించిన ఇంద్రధనస్సు



**లింగాల ,మేజర్ న్యూస్:** వర్షం వచ్చేటప్పుడు ఇంద్రధనస్సు కనువిందు చేస్తుంది ఆ అద్భుత దృశ్యాన్ని చూస్తూ మైమరిచిపోతుంటాం. అలాంటిదే మండల కేంద్రమైన లింగాలలో శుక్రవారం సాయంత్రం ఆకాశంలో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. ఒకపక్క వర్షం ఆ వెంటనే ఎండతో వాతావరణంలో మార్పు కనిపించగా ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడింది. మారుతుంది. అది ఒక అర్ధవృత్తాకారంలో రెండు అంచులూ భూమిలో ఉన్నట్టు, వృత్తాకారం ఆకాశం వైపుకున్నట్టు గోచరిస్తూ నేత్రానందం కలిగించింది. చాలా రోజుల తర్వాత లింగాలలో ఇంద్రధనస్సు కనిపించడంతో దీనిని చూస్తూ సంతోషంగా అదృష్టాన్ని తమ సెల్ ఫోన్లలో ఫోటోలు వీడియోలు గా తీశారు. చాలాసేపు ఉన్న ఈ అద్భుతమైన ఇంద్రధనస్సు కనిపిస్తే ఆ దృశ్యం చూడడానికి రెండు కళ్ళు చాలవని చాలామంది సంబరపడ్డారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

### - వెంకటేష్ యాదవ్, బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



**నారాయణపేట, మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిసిసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు త్వరితగతిన బీసీ కులాల గణన జరిపి, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, హామీని విస్మరించి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్లకు తక్షణమే నిధులు కేటాయించి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి 100శాతం రాయితీతో పాటు వృత్తిదారులకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల నగదు అందించి ఉపాధి కల్పించాలని పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు.

## చెరువును తలపిస్తున్న ధరూర్ మండల కేంద్రం రోడ్డు

### - గద్వాల్ నుంచి రాయచూర్‌కి వెళ్లే ప్రధాన రోడ్డు

### - రోడ్డు వేసి బాగు చేయాలని కోరుతున్న ధరూర్ గ్రామ ప్రజలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన రోడ్డు సరిగ్గా లేకపోవడంతో గుంతల మయంగా మారి చిన్నపాటి వర్షాలకే ప్రధాన రోడ్డు చెరువును తలపిస్తుంది. ప్రధాన రోడ్డుపై నీరు నిలవడంతో రోడ్డు పక్కల ఉన్న ఇళ్ల వారికి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుంది. ఎన్నో ఏళ్ల నుంచి రోడ్డుకోసం ఎదురుచూస్తున్న ప్రజలకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చిన్నపాడు మాజీ సర్పంచ్ సవరమ్మ పార్థివదేహానికి పూల మాలలతో నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్న పాడు గ్రామంలో మాజీ సర్పంచ్ సవరమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని సరిత తిరుపతయ్య అందుబాటులో లేనందున వారి ఆదేశానుసారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ధరూర్ మండలం, చిన్నపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు భార్య చిన్నపాడు సర్పంచ్ మృతిచెందారు వారి కుటుంబం సభ్యులను పరామర్శించి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అలాగే కొండాపురం గ్రామం తిమ్మారెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధరూర్ జడ్పీటీసీ పద్మ వెంకట్ రెడ్డీ, గట్టు తిమ్మప్ప, మధుసూదన్ బాబు, కాన్సిలర్ కోటేశ్, డిఆర్ శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, కాన్సిలర్ ఏళ్ళప్ప, పేదొడ్డి రామకృష్ణా, కొండపల్లి ఈశ్వర, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ తిరుమలేశ్, జాంచెడు రాముడు, బి ఆర్ ఇమేనియల్, మల్లెందొడ్డి మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆదివాసి ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### - కనీస వేతనం 35వేల రూపాయలు ఇవ్వాలి

### - అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం (ఎఐఎస్టిఈఎ) డిమాండ్



**లింగాల, మేజర్‌న్యూస్:** ఆదివాసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, కనీస వేతనం రు. 35 వేలు ఇవ్వాలని అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం (ఎఐయస్టిఈఎ)రాష్ట్ర అధ్యక్షురాలు మరకాల ప్రసన్నకుమారి,కోశాధికారి కందుల ఝాన్సీ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పిఆర్సిసి కమిషనర్ శివశంకర్ విశ్రాంత ఐఎఎస్, సభ్యులు రమణయ్య ఐఏఎస్‌లతో హైదరాబాదులోని బిఆర్కె భవనంలో పిఆర్సికి ఇచ్చిన ప్రతిపాదనలపై, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి ఉద్యోగుల వేతన సమస్యల గుర్చి సుదీర్ఘంగా చర్చించి తగు నివేదిక అందించినట్లు పేర్కొన్నారు. కనీస వేతనం రు.35వేలు ఇవ్వాలని సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ నీ చేయాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న ఆదివాసి గిరిజన ఉద్యోగులకు అలవెన్స్ పెంచాలన్నారు. హెచ్ఆర్ఏ గ్రామీణ ప్రాంతాలలో 20%కి పెంచాలని, వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలన్నారు. ఉద్యోగులలో పదోన్నతులు ఆలస్యం అవుతున్న కారణంగా సీనియార్టీ ప్రాతిపదికన క్యాడర్ సపరేషన్ ఇవ్వగలరన్నారు. పిల్లల వయసుతో నిమిత్తం లేకుండా మహిళా ఉద్యోగి తన పదవీకాలం లోపల చైల్డ్ కేర్ లీవ్ లను వాడుకొనుటకు అవకాశం ఇస్తూ, 90 నుండి 180 రోజులకు పెంచాలన్నారు. పురుష ఉద్యోగులకు కూడా చైల్డ్ కేర్ లీవ్ ను 60 రోజులు కల్పించాలన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగికి తన కావలసిన బెనిఫిట్స్ పొందడానికి చాలా కాలం పడుతుంది.ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పదవి విరమణ పొందిన నెలలోనే సదరు మొత్తాన్ని తనకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.గత పిఆర్సి లో ప్రతిపాదించిన అవకతవకలను సరిదిద్దాలి. ఉదాహరణకు పిఆర్సికు సంబంధించిన ఏరియాస్ ను రిటైర్మెంట్ తర్వాత ఇవ్వకుండా అదే సమయం లో ఇవ్వాలి. ఎస్.జి .టి. స్కూల్ అసిస్టెంట్, పండితుల బేసిక్ పే లోని వ్యత్యాసాలను సవరించి ఒక మాధ్యమాన్ని సూచించాలి. గ్రాడ్యిటీ 30 లక్షలకు పెంచాలి. కుటుంబ సభ్యులు చనిపోతే ప్రత్యేకంగా 16 రోజుల సెలవులు అనుమతించాలి. అంతిమ సంస్కారాలకు రు. 50 వేలకు అనుమతించాలి. మోడల్ స్కూల్స్లో ఉన్న సమస్యలు సకాలంలో వేతనాలు,అందకపోవడం బదిలీలు జరగకపోవడం తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు.

## ఖమ్మం రైతులకు బేడీలు వేసి జైలులో వేసినప్పుడు రైతులు గుర్తుకు రాలేదా?

### - రైతులకు బేడీలు వేసిన మీరు...? బోనస్ గురించి బిల్డప్ మాటలు వద్దు..?

### - కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



**గద్వాల మేజర్‌న్యూస్ :** రైతులకు ఉచిత ఎరువులని మోసం చేసింది మీరు కాదా...!5నెలల అభివృద్ధికి,10 సంవత్సరాల అవినీతిపై చర్చకు సిద్ధమా...? కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఖమ్మం రైతులకు బేడీలు వేసి జైలు లో వేసినప్పుడు రైతులు గుర్తుకు రాలేదా...? అదేవిధంగా కేటిఆర్ కన్నుసన్నల్లో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న రైతులపై దాడిని గుర్తు చేసుకుంటే మంచిదని,అలాంటి మీరు రైతుల బోనస్ గురించి మాట్లాడటం విడ్డూరమని గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ బిఆర్ఎస్ నాయకులకు గుర్తు చేశారు. మీరు చేసిన 10 సంవత్సరాల అవినీతి పైన 5 నెలల ఆలోచన విధానమైన పాలనపై బహిరంగ చర్చకు సిద్దమా అంటూ బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాళ్లు విసిరారు. వేదిక, స్థలం మీరే నిర్ణయించండి అంతేకాని ఎన్నడూ లేని కపట ప్రేమ రైతులపై చూపి నటించకండి. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, శ్రీనివాస్ గౌడ్, తుమ్మల నర్సింహులు, ఆనంద్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ సిక్కుల మల్దకల్, కిష్టన్న, గంజిరాములు తదితరులు ఉన్నారు.

## నర్సుల సేవలు మరువలేనివి

### - క్లాస్మేట్ క్లబ్ అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు పెద్ది మురళి




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అచ్చంపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను నర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగిందని అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడు పెద్ది మురళి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నర్స్ డే సందర్భంగా క్లాస్మెట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు నిరుపేదలకు విద్యను అందించడంలో సహాయపడి వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పడిందని అన్నారు నర్సులు ఆపదలో ఆసుపత్రికి వచ్చే వారిని హక్కున చేర్చుకొని వారికి సరైన వైద్యం అందించి వారిని సంతోషంగా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యేవరకు నర్సులు అందించే సేవలను కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నర్సులను వైద్యులను శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధులు బంధం పరమేశ్వర ప్రసాద్, కటకం వెంకట్ రాజ్, అచ్చంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి ప్రసాద్, కోశాధికారి కొత్త రమేష్, గోపాల్ నాయక్, పోల సాయిరాం, వైద్యులు డాక్టర్ తరుణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండ్ సువర్ణ, మాణిక్యమ్మ, అమీనా బేగం, శ్వేత, చందన, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహేంద్ర స్వామి 331వ ఆరాధన దినోత్సవం



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** పోతూలూరి వీరబ్రహేంద్ర స్వామి 331వ అరాదన దినోత్సవం పురస్కరించుకొని విశ్వ బ్రాహ్మణులు ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని అనందగిరి గుట్టపై నిర్మాణంలో ఉన్న విశ్వకర్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి కీర్తనలు పాడుతూ ప్రత్యేక పూజలు చేశారు. మానవ జీవనంలో కలిగే మార్పులను, ప్రపంచ తీరు తెన్నులను ముందస్తుగా తన జ్ఞానదృష్టితో తాళపత్ర గ్రంథాల్లో రాసిన గొప్ప వ్యక్తిగా వారు కీర్తించారు. కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీకాంతాచారి, శంకరాచారి, ప్రభాకరాచారి, సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, కృష్ణాచారి, జగదీషాచారి, సుదర్శనాచారి, కపిలవాయి శేఖర్, మల్లేష్ చారి, ప్రవీణాచారి, రామాచారి, బాలకృష్ణ, సురేషాచారి, శివాచారి, రమేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

**CHANGE OF NAME**

I, Mohammed Jamaluddin S/o Shaik Dawood, R/o H.No 21-28/5/25, Surya Nagar colony, Kosgi Village and Mandal, NarayanPeta Dist.T.S. hereby state that changed I have my name from JAMALODDIN S/o SAEKH DAVUD (old name) to MOHAMMED JAMALUDDIN S/o SHAIK DAWOOD (new Name) as per my Aadhar, pan card. Affidavit no 39AA029731

## ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ విద్యాబోధన



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో నిష్ణాతులైన అధ్యాపకులచే ఉత్తమ విద్యా బోధన విద్యార్థులకు అందుతుందని పాలెం జూనియ ర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ అన్నారు. మండలంలోని మంగనూర్, బిజినేపల్లి, లట్టుపల్లి, నంది వడ్డెమాన్ గ్రామాల్లోని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాలెంలో సువిశాలమైన ప్రాం గణంలో అన్ని వసతులతో, ప్రయోగశాల కలిగి ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే ఉచితంగా ఉత్తమ విద్యా అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల సేవలు అందించడంతో పాటు విద్యార్థుల పై ఆధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధన సాగిస్తారని అన్నారు అందుకు నిదర్శనమే ఈ ఎడాది విద్యార్థుల ఉత్తీర్ణత అని పేర్కొన్నారు. ఆయన వెంట ఆధ్యాపకులు మదన్ మోహన్ రెడ్డి, సుప్రజాత. నరసింహ, గోపి, గౌస్, రామకృష్ణ, పద్మజ, వినోద్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి ముందు నిలిచిన మురుగు నీరు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు వేసిన సీసీ రోడ్డు మురుగునీరు ఎటు వెళ్లే మార్గం లేక ఆగి పోయింది. ప్రభుత్వ ఆసుపత్రి నందు శుభ్రంగా ఉండవలసిన చోట మురినీరు నుంచి వచ్చే దుర్వాసనతో ఆసుపత్రికి వస్తున్న పేషెంట్లకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది. నిత్యం రద్దీగా ఉం డే రోడ్డులో ఇటు వాహన చోదకులకు, అటు దవాఖానకు వచ్చే పేషెంట్‌లకు ఇబ్బంది కలుగుతున్న అధికారులు పాలకులు, ప్రజాప్రతినిధులు రహదారి గుండా తిరుగుతున్న ఎవరు పట్టించుకునే వారు లేరని ప్రజలు వాపోతున్నారు.

## 'శ్రీవారి సేవ'కు వివాదాల కమీషన్ అనుమతి

**- గడువు దాటితే 10 లక్షల జరిమానా**

**- 17 ఏళ్ళ నిరీక్షణ తర్వాత కనికరించిన శ్రీ వెంకటేశ్వర స్వామి**

**- భక్తురాలు సుమిత్ర శెట్టి ఆనందం**



**పాలమూరు మేజర్ న్యూస్ :** తిరుమల వెంకటేశ్వర స్వామి 'సేవ' కొరకు ఏడు కొండల మెట్లు ఎక్కినా కనికరించని స్వామి,చివరకు న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సివచ్చింది ఒక భక్తురాలికి.సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత కోర్టు తీర్పుతో 17 సంవత్సరాల తర్వాత స్వామివారి 'సేవ' లో పాల్గొనే అవకాశం లభించిన వైనం మహబూబ్ నగర్ పట్టణంలో జరిగింది.వివరాల్లోకి వెళితే పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్,ఆయన సతీమణి సుమిత్ర శెట్టి దంపతులు తిరుమల శ్రీవారి ఆలయంలో స్వామివారికి ప్రతి శుక్రవారం నిర్వహించే సేవలన్నింటిలోనూ అతి విశిష్టమైంది, ఎంతో పుణ్యం,భాగ్యం కలిగించే 'మేల్ చాట్ వస్త్ర సేవ' లో పాల్గొనడానికి ఆ దంపతులు 2007 ఆగస్టు 21 న,12,250 రూపాయలతో డీడీ తీసి,లేఖను జత చేసి తిరుమల పేష్కార్ కు పంపి బుక్ చేసుకున్నారు.సంవత్సరాలు గడుస్తున్నా స్వామి వారి సేవ లో పాల్గొనే తేదీ ఖరారు కానందున,టిటిడి వారికి అనేక లేఖలను కూడా రాశారు ఆ దంపతులు.చివరకు 2021 సెప్టెంబర్ 10 న 'సేవ' లో పాల్గొనే స్లాట్ బుక్ అయ్యిందని,కాని కరోనా కారణంగా ఆ సేవ ను రద్దు చేశామని,దాని స్థానంలో బ్రేక్ దర్శనం కు అవకాశం కల్పిస్తామని టిటిడి వారు తెలిపారు.ఆ సమయంలో కరోనా లేదని తెలుపుతూ,అందుకు ఆ దంపతులు అంగీకరించకుండా 'మేల్‌చాట్ వస్త్రసేవ'లోనే పాల్గొంటామని తెలుపగా, అందుకు టిటిడి వారు అంగీకరించలేదు.న్యాయం కోసం ఆ భక్తురాలు సుమిత్ర శెట్టి స్థానిక 'జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్' ను ఆశ్రయించగా, 45 రోజుల గడువు లోగా 'మేల్ చాట్ వస్త్ర సేవ' లో పాల్గొనే అవకాశం కల్పించాలని,లేని పక్షంలో 10 లక్షల రూపాయలు జరిమానా చెల్లిస్తూ తిరిగి అదే సేవా లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఈ నెల 8 న కమీషన్ తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా ఆ దంపతులు టిటిడి వారి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

## కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో సత్తా చాటిన కస్తూరి క్రిష్ణ తేజ్

### -మలేషియాలోని కుమిటేలో బంగారు కటాలో కాంస్య పతకం గెలుపు






**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో హైదరాబాద్ కర్మన్ ఘాట్ లోని దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ పాటశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కస్తూరి క్రిష్ణ తేజ్ సత్తా చాటారు 20వ అంతర్జాతీయ ఒకినావా గోజుర్యు ఇపోసిటీ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్–2024 పోటీలు మే 10.11.12 తేదీలో మలేషియా ఇపోసిటీలోని పెరాక్ అరెనా స్టేడియంలో జరిగాయని ఈ పోటీలో విద్యార్థులు ఛాంపియన్ షిప్ గెలుచుకు న్నారనీ ముఖ్యంగా 16 సంవత్సరాలలోపు 50 కేజీల విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కస్తూరి రవి.జ్యోతి ల కుమారుడు కస్తూరి క్రిష్ణ తేజ్ కుమిటే లో బంగారు. కటాలో కాంస్య పతకం గెలుచుకున్నాడాని షోభుకై అకాడమీ కరాటే చీఫ్ మాస్టర్ కే సామ్యూల్ తెలిపారు అనంతరం వారి తల్లితండ్రులు మాట్లాడుతూ కొడుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది కారాటే లో బంగారు పథకం సాధించడం తమకు ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు క్రిష్ణతేజ్ మొదటి నుంచి చదువుతో పాటు క్రీడలో చురుకుగా పాల్గొనేవాడని తల్లితండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో ఉండేవాడని పలువురు కొనియాడారు క్రిష్ణతేజ్ విజయం వెనుక కటోర శ్రమతో పాటు అతని తల్లితండ్రులు. కోచ్. పాటశాల యాజమాన్యం ముఖ్యపాత్ర పోసించాయని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తంచేశారు

## విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి

### - పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే







**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనికి చెందిన రాము (22) అనే యువకుడు విద్యుత్ షాక్ గురై మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి, రాము అనే యువకుడు గురువారం రాత్రి నాగర్‌కర్నూల్ రోడ్‌లోని వైన్ షాప్ వద్ద ఉన్న స్ట్రీట్ లైట్ పక్కన బైక్ ఆపడంతో తేలి ఉన్న విద్యుత్ వైర్లు బైకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందారు, పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, శుక్రవారం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రికి చేరుకొని రాము కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు, స్థానిక నాయకులను విద్యుత్ షాకుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, స్ట్రీట్ లైట్ మున్సిపల్‌కు సంబంధించింది కావడంతో కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు ఎమ్మెల్యే చరవాణిలో మాట్లాడారు, అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఐదువేల ఆర్థిక సాయం అందించారు, ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు, అదేవిధంగా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన ప్రవీణ్ చారి పిడుగుపాటు గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఆస్పత్రిలో పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం అందించారు, ఆయనవెంట స్థానిక నాయకులు గోరటి శ్రీనివాసులు, ఏజాస్, చిన్న తదితరులు ఉన్నారు.

## అఫిలియేషన్ పూర్తి చేయకుండానే చేపడుతున్న అడ్మిషన్లు వెంటనే ఆపాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 2024–25 విద్యా సంవత్సరం అఫిలియేషన్ పూర్తి చేయకుండానే కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో చేపడుతున్న అడ్మిషన్లను వెంటనే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అఫిలియేషన్ పూర్తి చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు చేపడుతున్న అడ్మిషన్లపై ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి శృతి ఓజా కు వినతి పత్రం సమర్పించిం దన్నారు. వనపర్తి జిల్లాలో అఫిలియేషన్ పూర్తి చేయకుండానే అడ్మిషన్లు జరుగుతున్నట్లు సమాచారం ఉందని, ఆపాలని కోరారు. కళాశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. కార్పొరేట్ కళాశాలల ర్యాంకుల వేటలో విద్యార్థులు ఒత్తిడి గురై ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని, ప్రతి కాలేజీకి మానసిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కళాశాలలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. వేసవిలో తరగతులను నిర్వహించరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు పట్టించుకోవటం లేదని ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే విద్యార్థులు వారి తల్లిదండ్రులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పంచాయతీ కేసులో ఆరుగురికి జైలు శిక్ష, రెండు వేల జరిమానా

### - కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని యంగం పల్లి గ్రామానికి చెందిన చెరుకు లక్ష్మమ్మ అతని కొడుకు వంశీకృష్ణ గత 2020లో ఇచ్చిన భూమి పంచాయతీ ఫిర్యాదు కేసులో ఆరుగురికి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రెండు వేల చొప్పున జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాలు చిమ్ముల పర్వత్ రెడ్డి, చిమ్ముల జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, పొలం సుల్తాన్, కుడుముల మాధవరెడ్డి, ఎడ్మ సందీప్ రెడ్డి కు 34/2020 యు/ఎస్ 447, 326, 307, 324, 504, 506, ఆర్/డబ్ల్యూ 34, ఐపిసి కేసులో కల్వకుర్తి అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీదేవి తుది తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్సై మాధవ రెడ్డి పేర్కొన్నారు, కేసులో సహకరించిన కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## ఉపాధిహామీ రికార్డులు విధిగా నిర్వహించాలి



**చారకొండ, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధిహామీ పథకంలో రికార్డులను విధిగా నిర్వహించాలని జిల్లా అంబుడ్స్ పర్సన్ నల్ల జంగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జూపల్లిలో పంచాయతీ కార్యాలయంలో ఉపాధిహామీకి సంబంధించిన రికార్డు లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా అంబుడ్స్ పర్సన్ నల్ల జంగయ్య మాట్లాడుతూ గ్రామాల్లో జాతీయ ఉపాధిహామీ పనులకు సంబంధించిన 7 రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. జూపల్లిలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు జాతీయ ఉపాధి పనులపై నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధికి సంబంధిచిన 7 రికార్డులతో పాటు, మస్టర్ కాపీలు, నర్సరికి సంబంధించినవి అప్డేట్ సరిగా నిర్వహించడంలేదని అదేవిధంగా గ్రామ పంచాయతి వద్ద కంప్లైంట్ బాక్సును పెట్టడం లేదని ఆయన అన్నారు. పనులపై నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతధికారులకు నివేదికలు పంపిస్తామని అన్నారు.

## ఉమామహేశ్వరంలో స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ ఉదయకుమార్ వారి తల్లిదండ్రులు,తమ్ముడు కలెక్టర్ కుమారుడి జన్మదినం సందర్భంగా గణపతి పూజ నిర్వహించి, ఉమాదేవి అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ ఘనంగా స్వాగతం పలికి కలెక్టర్ కుటుంబ సభ్యులను సన్మానించి, అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందించారు.

## రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి రాజీనామా



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి బీఆరెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియాకి ఆయన స్వయంగా ప్రకటించారు. మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు కు రాజీనామా పత్రాన్ని అందజేశినట్లు ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినా కూడా ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరడం లేదని, తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏ పార్టీలో చేరాలో నిర్ణయించు కుంటానని భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని ఆయన తెలిపారు.

## దైవ సన్నిధిలోని మానసిక ప్రశాంతత
### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దైవ సన్నిధిలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని జయప్రకాష్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మొదటి రోజు ఆనంద్ కుమార్ దంపతులు పూజ, హోమము కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ స్థానిక కౌన్సిలర్ హుమ్లి హనుమ నాయక్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాదిద్దాం
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పేద ప్రజల పక్షాన వారి హక్కులు, సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాదిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్ లు పిలుపునిచ్చారు. దివంగత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి ఈర్ల నరసింహ ప్రథమ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో చేరి అనంతరం బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, వైస్ ఎంపీపీగా 38 ఏళ్ళు ప్రజా ప్రతినిధిగా పనిచేశారన్నారు. సిపిఐ సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి మూడుసార్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగారని వారు కొనియాడారు. వెలుగొండలో వ్యవసాయ కూలీ పెంపు కోసం, జీతగాళ్ల వేతనాల పెంపు కోసం, జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు, ప్రభుత్వ భూములు, మత్స్య కార్మికుల సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్య ఎక్కడ ఉన్న అక్కడ ఆయన కనిపించే వారిని, దళిత, బడుగు ,బలహీన, మైనార్టీ వర్గాలకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఎద్దు దాడిలో గాయపడి కాలక్రమైనా అనారోగ్యానికి గురై అసువులుభాసారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి, ప్రజలకు తీరనిలోటు అని వారు అన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ, వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు కొండన్న, చిన్న వెంకటేష్, విష్ణు, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ దొంగలకు సద్ది మోస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
### - యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :**ఫామ్ హౌస్ దొంగలకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సద్ది మోస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు యూత్ కాంగ్రెస్ నేతలతో కలిసి అచ్చంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేటలో గువ్వల రౌడీ రాజ్యం పోయి ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, నిరంకుశ పాలన పోయింది, ప్రజా పాలన వచ్చిందని, డాక్టర్ వంశీకృష్ణ గెలుపుతోనే స్వేచ్ఛ వాతావరణం వచ్చిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితోవు పలికారు.అచ్చంపేట పట్టణం లో సాయి నగర్ కాలనీలో జరిగిన సంఘటన ను రాజకీయం చేస్తూ లేని పోని ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అసత్య ఆరోపణలు మానుకోవాలి అని అన్నారు. గత పది సంవత్సరాలుగా అచ్చంపేట బిఆర్ఎస్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ నిరంకుశ పాలనలో అనేక అక్రమాలు,బెదిరింపులు,, దాడులు, కిడ్నాప్ల తో ప్రజలు భయబ్రాంతులతో ఉండే వారని ఇపుడే కాంగ్రెస్ పార్టి అధికారం లోకి రాగానే డాక్టర్ వంశీకృష్ణ ఎంఎల్ఏగా గెలిచిన వెంటనే స్వేచ్ఛా వాతావరణం నెలకొందని అన్నారు. ఫాం హౌస్ దొంగలకు సద్ది మోస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో జరిగిన సంఘటనల లో ఎందుకు జోక్యం చేసుకోలేదని అపుడు కేసిఆర్ దొర పాలన వద్దు అంటీవి, ఇపుడు కేసిఆర్ పాలన ముద్దు అంటున్నావ్,, స్థిరత్వం లేదు, రాజకీయ అవగాహన లేదు మీకు సపోర్ట్ చేస్తున్న గువ్వల బాల్ రాజ్ పెద్ద రౌడీ అలాంటి వ్యక్తి నీ పక్కన పెట్టుకొని అచ్చంపేట లో రౌడీ రాజకీయం అనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ అవినీతి, అక్రమాలు, పై బహిరంగ చర్చకు సిద్ధం మీరు సిద్ధం అయితె రండి ఎక్కడ ఎప్పుడైనా సరే అచ్చంపేటలో గువ్వల బాల్ రాజ్. రౌడి రాజ్యం పోయి ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని గువ్వలా బాల్ రాజ్ నిరంకుశ పాలన పోయిందని,వంశీ కృష్ణ ప్రజా పాలన వచ్చిందని, ఇపుడు అచ్చంపేట ఫ్రీడమ్‌గా ఉందని, నిరంతరం ప్రజా సేవ చేస్తూ ప్రజలకు అన్ని రకలుగా అందుబాటులో ఉంటున్న ఎంఎల్ఏ డాక్టర్ వంశీ కృష్ణపై లేని పోని ఆరోపణలు చెస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నేతలు దాశరథీ పవన్, కృష్ణ నాయక్, శివ,చెన్నాకేసువులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డీజీఎం ఆపరేషన్ ప్రభుత్వ మరియు సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రాజెక్ట్స్ టిఎంఐ ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్మెంట్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి నరేంద్రనాథ్ డిఎల్ మరియు ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ శుక్రవారం ఇరువురి మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవగాహనలో విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కామర్స్ వేదికగా జ్ఞాన సంబంధిత నైపుణ్యాలను పెంపొందించేందుకు అలాగే ఉచిత సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించేందుకు అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. దీని ద్వారా ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యనభ్యసించే విద్యార్థులకు అదనంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలని అందించే ఉచిత కోర్సులను ఈ సంస్థ ద్వారా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని కళాశాలలో ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థినిలు అందిపుచ్చుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. సంస్థ ప్రతినిధి నరేంద్రనాథ్ డిఎల్ మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా అందించే కోర్సుల ద్వారా తుల వివిధ కెరీర్ మార్గాలను బహిర్గతం చేయడమే కాకుండా నేటి పోటీ జాబ్ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలను మరియు వనరులను కూడా విద్యార్థులకు అందించి ప్రతిభను పెంపొందించడం మరియు భవిష్యత్ శ్రామిక శక్తిలో పెట్టుబడి పెట్టడం పట్ల మా అంకిత భావాన్ని స్పష్టంగా చూపిస్తూ మీ తిరుగులేని మద్దతుకు అనుగుణంగా ఇంకా మా సంస్థ యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యానికి అనుగుణంగా మేము మీ కళాశాలలో కొత్త ఈ కామర్స్ సంబంధిత కోర్సులను విద్యార్థులకు పరిచయం చేస్తూ ఈ డైనమిక్ రంగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో మీ విద్యార్థులను సన్నద్ధం చేయడమే ఈ కోర్సుల లక్ష్యం అంటూ ఇలాంటి ప్రత్యేకమైన ప్రోగ్రామ్లను అందించడం ద్వారా డిజిటల్ యుగం యొక్క డిమాండ్లకు అనుగుణంగా మీ కళాశాల విద్యార్థులను మరింత మెరుగ్గా సిద్ధం చేయగలమని మరియు ప్రపంచ మార్కెట్ ప్లేస్ కు అర్థవంతంగా సహకరించగలమని మేము విశ్వసిస్తున్నాము వృద్ధి మరియు అభివృద్ధికి మరిన్ని అవకాశాలను సృష్టించేందుకు కలిసి పని చేస్తామని అలాగే ఈ మూడు సంవత్సరాల అవగాహనలో భాగంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులకు ప్లేస్మెంట్ సెల్ ద్వారా జాబ్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ ఉపాధి అందిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ ప్రతినిధి తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మరియు కళాశాల అధ్యాపకులు మధుసూదన్ ,ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహాలు,కుంకుమర్చన ప్లేట్లు అందజేత



**మక్తల్, మేజర్ న్యూస్:** వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా మక్తల్ మండల పరిధిలోని కల్వాల గ్రామ ఆర్యవైశ్యులు అడిగిన వెంటనే నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి కల్వాల గ్రామం లో ఆర్యవైశ్యులకు వాసవి మాత విగ్రహాలు, కుంకుమార్చనకు ప్లేట్లు లలిత, విష్ణు సహస్ర నామాల పుస్తకాలను అందజేయడం జరిగింది, జిల్లాలో ఆర్యవైశ్యులకు ఎలాంటి సహాయం చేయాలన్న నా దృష్టికి తీసుకువస్తే నాకు తోచిన సహయం చేస్తానని మీరాబాయి తెలిపారు,కల్వాల గ్రామం ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ... మాకు అడిగిన వెంబడే సహాయం చేసిన కొత్త మీరాభాయికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లికార్జున వైన్స్ యజమానిపై హత్య కేసు నమోదు చేయండి

### - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు



**వనపర్తి ప్రతినిధి , మేజర్ న్యూస్ :** బండమీదిపల్లి చౌరస్తాలో ఉన్న మల్లికార్జున వైన్స్ యజమాని పై హత్య కేసు నమోదు చేసి శ్రీకాంత్ యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత యాదవ మహా సభ మహబూబ్ నగర్ జిల్లా నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గత నెల 25వ తేదీన బండమీదిపల్లి చౌరస్తాలో శ్రీకాంత్ యాదవ్‌తో పాటు అతని స్నేహితులు శివ, ఆంజనేయులు, రాఘవేంద్రలు వెళ్లగా వైన్స్‌కు చెందిన అరుణ్ కుమార్ రెడ్డి , కృష్ణారెడ్డి, వెంకటేష్ తో పాటు మరికొందరు అనుచరులు కలిసి శ్రీకాంత్‌పై అకారణంగాదాడిచేసి విచక్షణారహితంగా కొట్టడంతో ఊపిరితిత్తులు, కిడ్నీలు, శరీరంలోని ముఖ్య అవయవాలు దెబ్బతిన్నాయని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 14వ తేదీన చనిపోయాడని శ్రీకాంత్ యాదవ్ కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీకాంత్‌పై దాడి చేసి అన్యాయంగా చావుకు కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మద్యం షాపు లైసెన్స్‌ను రద్దు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు బూరమోని చందు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నరసింహ, తాటికొండ నరసింహ యాదవ్, పెద్దగొల్ల శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ యాదవ్, రాఘవేందర్, నారాయణ యాదవ్, పర్వతాలు యాదవ్, నాగరాజు యాదవ్, కాటం శ్రీధర్ యాదవ్, గంగపురి యాదవ్ ఉన్నారు.

## విద్యుత్ శివను పరామర్శించిన డిసిసి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ హాస్పిటల్ లో విద్యుత్ షాక్. కు .గురై చికిత్స పొందుతున్న చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన కరెంట్ శివ ను ఆస్పత్రిలో శుక్రవారం. దేవరకద్ర ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి పరామర్శించి, విద్యుత్ షాప్ గురైన బాధితుడు శివతో ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా సూపరి డెంట్ ను ఎమ్మెల్యే కోరారు ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజిత్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు . ఎద్దుల. మధు సూధన్ రెడ్డి జి .అనిల్ రెడ్డి. మండల విలేకరుల సంఘం అధ్యక్షులు సి ప్రేమ్ కుమార్. కురుమూర్తి సురేష్ మాజీ సర్పంచ్ మొగిలన్న. శ్యాం సన్. మలాగర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, శుక్ర వారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు,తదితర అంశాలు పై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్ లను ఆదేశించారు. వీడియో సమావేశం అనంతరం, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అధికారుల తో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 778 ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు. గ్రీన్ చాక్ బోర్డు, మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. నాణ్యమైన మరుగుదొడ్లు, టాయిలెట్స్ లలో మంచి టైల్స్ , రన్నింగ్ వాటర్ ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో మున్సిపల్ నల్లా లేనిచోట హెచఎండబ్ల్యూఎస్ వారితో మాట్లాడి పైప్ లైన్ ద్వారా పిల్లలకు మంచి త్రాగునీరు అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర వాటిని రిపేర్ చేయించు కోవాలని అన్నారు. పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్ కు, లేనిచోట కొత్తవి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సమస్య రాకుండా పాత వాటికి రిపేర్ చేయించాలని స్టీల్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, పనులు చేపట్టిన తర్వాత వాటి ఫోటోలను తీయాలని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్సుల కుట్టు పనులు స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటీకి తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకాలంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఎపిఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్‌లలో చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జూన్ 07 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి - డీఆర్వో రవికుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఈనెల 24 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులు సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) రవి కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలియజేసారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ప్రథమ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు ద్వితీయ సం. పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు అర గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్‌కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, పోలీసు శాఖ, విద్యుత్, ఆర్టీసీ, వైద్యం, మున్సిపల్ శాఖ తదితర అధికారులు కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలను తిరస్కరించారు

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్



**మహబూబ్‌నగర్ టౌన్. మేజర్‌న్యూస్:** బిఆర్ ఎస్. బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు డబ్బుకు అమ్ముడుపోయి రాత్రికి రాత్రే ఉన్నఫలంగా కారు గుర్తును కాదని బూత్ ల వద్ద కమలం గుర్తు తరఫున ప్రచారం చేశారని, బిఆర్ఎస్, బిజెపి రాజకీయాలను ప్రజల అసహ్యించుకున్నారని, ఈ అపవిత్ర కలయికను ప్రజలు తిరస్కరించి... కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేశారని, లక్ష మెజార్టీతో శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గెలవబోతున్నారని, జూన్ 4వ తేదీన సంబరాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెన్హర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజమత్ అలీ ఐ ఎన్ టి.యు సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మూసాపేట్ మండల అధ్యక్షులు శెట్టి శేఖర్ , సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మరియు లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో ఆర్థికసహాయం




**వైరా.సూర్యరూరల్ న్యూస్:–** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యంలో ఇటీవల అనారోగ్యం కు గురైన వైరా బోడేపూడి కాలనీ కీ చెందిన రాజు నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ అయిన సందర్భం గా వైద్య ఖర్చుల నిమిత్తం వైరా గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు మరియు లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో 40,000/–రూపాయలను ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారు మాట్లాడుతూ గతము లో కూడా లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు గారి సహకారం తో గుండె జబ్బు తో హైదరాబాద్ లో వైద్యము పొందిన వారికి సహాయం చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమము లో %+మీ% కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు గుడ్‌మార్నింగ్ గ్రూపు సాయం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే17)మండల విశ్వనాధపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మృతుల కుటుంబాలకు కారేపల్లి క్రాస్‌రోడ్ కు చెందిన గుడ్‌మార్నింగ్ సోషల్ మీడియా గ్రూపు సభ్యులు శుక్రవారం సాయం అందించారు. విశ్వనాధపల్లికి చెందిన పంచాయతీ వర్కర్ విసనపల్లి వెంకటేశ్వర్లుసౌజన్య ల కుమార్తె అన్యన్య(7నెలలు) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆకుటుంబానికి గ్రూపు సభ్యులు ఆర్థిక సాయం అందించారు.కారేపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన చింత లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని పరామర్శించిన గ్రూపు సభ్యులు క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రూపు సభ్యులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వడ్డె వెంకటయ్య,చిప్పలపల్లి వెంకన్న, గుజ్జర్లపూడి రాకేష్,హైమద్ పాషా, బాలాజీ,పాముల సురేష్,హట్కర్ నెహ్రూ, భద్రం,నరేష్,బట్టు మోహన్,గంగాధరణి ఉపేంద్రచారి,నిమ్మల వెంకటేష్,మల్లెకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాకు సీఎం అభినందనలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే17)కాంగ్రెస్ పార్టీ వైరా నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కనకం పవన్ కళ్యాణ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు .హైదరాబాద్‌లో జరిగిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో ఖమ్మం జిల్లా సోషల్ మీడియా తో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలలో సోషల్ మీడియా చేసిన పాత్రకు మెచ్చిన ఆయన వైరా నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కనకం పవన్ కళ్యాణ్ ను భుజం తట్టి అభినందించారు. ఎన్నికలలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసి సీఎం మెప్పు పొందిన పవన్‌కళ్యాణ్ టీమ్‌ను మండల కాంగ్రెస్ నాయకత్వం అభినందించింది.



# లారీలకు లోడింగ్ ఇవ్వండి

- నాల్గవ రోజు నిరసనలో వంటా వార్పు
- సింగరేణి యాజమాన్యం స్పందించే వరకు నిరసన ఆగదు
- లారీ యజమానులు





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి నమ్ముకొని లారీలు నడుపుతున్న తమకు లోడింగ్ ఇచ్చి ఆదుకోవాలని, పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్న సింగరేణి ఇప్పటికైనా తమ పందాను మార్చుకొని, రైలు మార్గం ద్వారా జరుపుతున్న బొగ్గు రవాణాను నిలిపివేసి, రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, తమకు ఇచ్చిన హామీ ప్రకారం 40% లోడింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసనలో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు లారీ యజమానులు. 2006లో సింగరేణి యాజమాన్యం అప్పటి భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విస్మరించి, లారీ యజమానుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గత నాలుగు రోజులుగా లారీ యజమానుల యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమం నాలుగో రోజు తీవ్ర రూపం దాల్చింది. నాలుగో రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా కుటుంబాలతో కలిసి వంట మార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లారీలకు 40% బొగ్గు లోడింగ్ ఇవ్వాల్సి ఉన్న, ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఆర్ సి హెచ్ పి ద్వారా తమకు ఇవ్వాల్సిన 40 శాతం బొగ్గును తరలించి, రైలు మార్గం ద్వారా తరలించి తమ పొట్టలు కొడుతుందని, రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా నిలిచిపోవడంతో కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ వారి కి లారీలు అప్పగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి భూ నిర్వాసితులమైన తాము లారీలను కొనుగోలు చేసి, లోడింగ్ ద్వారా వచ్చిన అర,కొర పైసలతో కుటుంబాలను పోషించుకుంటుంటే మాపై పిడుగు వేసినట్లు ఆ 40% బొగ్గు బొగ్గులు కూడా లోడింగ్ కు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగు రోజులుగా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని చూసిన, సింగరేణి యాజమాన్యం చీమకుట్టినట్లు కూడా లేనట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మార్పు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం స్పందించకుంటే నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి,షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్,ఐ.శ్రీనివాసరావు,మునీర్,కోట మోహన్ రావు, సూరిబాబు,వేముల విశ్వనాధం,మౌలాళి,దాసు,మిరియం మధు,మస్తాన్,అన్వర్, రెహమాన్ , చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ నిలిపివేత



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (17) :మండల పరిధి పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11 కే వి లో మరమ్మతుల కారణంగా పెద్ద కోరుకొండి చెన్నూరు లింగాల రావికంపాడు ఎర్ర బోయినపల్లి వెన్నవల్లి తెల్లగవరం మర్లపాడు చిన్న కోరుకొండి తాళ్లూరు వెంకటాపురం గ్రామాలలో ఉదయం 08:00 గంటల నుండి 11:00 వరకు మరమ్మత్తుల కారణంగా విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ గ్రామాల ప్రజలు విద్యుత్తు అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీరు తిరుపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు.

# కుమారుడు చదువుల కోసం నిరంతర శ్రమించిన శ్రమజీవులు

-విద్యాభ్యాసం లేని తల్లిదండ్రులు

-డాక్టరేట్ పొందిన కుమారుడు వెంకటరత్నం

-అత్యానంద భరితులైన తల్లిదండ్రులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ బట్టపోతుల వెంకటరత్నం డాక్టరేట్ ను పొందారు. అగ్రికల్చర్ డేటా నుంచి తెగుళ్లను వర్గీకరించటానికి డిప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై అందించారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ను అందించారు. కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (ఇన్ఫర్మేటిక్స్) విభాగంలో పరిశోధనలు నిర్వహించారు. గైడ్ గా హైద్రాబాద్ కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్, సీబీఐటీ(ఐటీ) డాక్టర్. డి. లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబం లో ప్రాన్సిస్ – రామలక్ష్మి దంపతులు వ్యవసాయ కూలీలు. వీరికి చదువు కూడ రాదు. కానీ కుమారుడు ఉన్నత చదువుల కోసం నిరంతర శ్రమించిన శ్రమజీవులు. ఈ సందర్భంగా కుమారుడు ను పలువురు అభినందించారు. అత్యానంద పరితులైన తల్లిదండ్రులు చదువు మాకు రానప్పటికీ తన కుమారుడు డాక్టరేట్ పొందాడని అనేకమందికి చెప్పుకుంటూ ఆనందం పొందారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు అవకాశం కల్పించండి

విద్యావంతులకు మండల కాంగ్రెస్ నాయకులు చాట్ల పరశురామ్ పిలుపు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**.....ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓటు వేసి గెలిపించి మన సమస్యలు గురించి మాట్లాడతారని ఆయన అన్నారు.

# గొడుగు వితరణ




వైరా.సూర్యరూరల్ న్యూస్: లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద రోడ్డు ప్రక్కన విగ్రహం నీడన చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న కిన్నెర కృష్ణ మరియు ప్రక్కన జామకాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కిన్నెర ఆదెమ్మకు ఎండ నుంచి రక్షించుకునే విధంగా లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును పీ.ఎం.జే.ఎఫ్ విడిజి– 2 ఎలెక్ట్ కె.వి ప్రసాద్ గారి సహకారంతో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్బు సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు బాధ్యులు వనమా వెంకటేష్ తదితరులు పాల్గొనినారు.

## ఇంటర్ సప్లి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మద్యాహ్నం 12గంటల వరకు, సెకండియర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతునట్లు తెలిపారు. పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీస్ శాఖ వారు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలని మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ప్రథమ చికిత్స అందించుటకు ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ వారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో 3,664 మంది విద్యార్థులు 09 పరీక్ష కేంద్రాలలో రాస్తునట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు సిబ్బంది కేంద్రాల్లోకి సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్.డి.ఓ రామ్ చందర్, డి.ఎస్.పి కే.సత్యనారాయణ, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డిప్యూటి డిఎంహెచ్ఓ సిద్దప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల గ్రామానికి చెందిన కుందేళ్ళ బొక్కలయ్య మృతి చెందినతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన కుందేళ్ళ బొక్కలయ అనారోగ్యంతో మృతి చెందిన అంతో ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు. ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు జానకిరామ్ యాదవ్, ఏదుల రిజర్వాయర్ చేపల సంఘం అధ్యక్షులు రాముడు, జనార్దన్ రెడ్డి, బి వెంకటయ్య, మహేష్, అడవి మల్లయ్య, చంద్రయ్య, తదితరులున్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల్ మండల పరిధిలోని బీరెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం సేకరించాలన్నారు. రైతులకు అక్కడ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చిందని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం గిడ్డంగుల రవాణా, రైతుల సాగు ధ్రువీకరణ పత్రాలు, కొనుగోలు, చెల్లింపు, గన్ని సంచులు, తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు లత్తిపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు, పౌర సరఫరాల శాఖ డీ.ఎం విమల, గద్వాల ఎం.పీ.డీ.వో ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ - జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లో పనులు తనిఖీ





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులు,రిపేర్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లో పర్యటించి అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మిడ్జిల్ మండలం వస్పుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జరుగుతున్న ఎలక్ట్రీషియన్ పనులు, టాయిలెట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అధికారుల ద్వారా పనుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో వాటర్ సంప్ పనులు కూడా మొదలు పెట్టాలని, పనులు వేగవంతం చేసి పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్, ఆయా మండలాల ఎం.ఈ.ఓ.లు, ఎం.పి.డి.ఓలు, ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరస్థులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

### - జిల్లా గొర్రెల కాపరుల సహకారం సంఘం ఆధ్వర్యంలో సీఐ కి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మండలంలో ఇటీవల బండమీదిపల్లి వైన్స్ దగ్గర శ్రీకాంత్ యాదవ్ ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా గొర్రెల కాపరుల సహకారం సంఘం ఆధ్వర్యంలో రూరల్ సీఐ గాంధీ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంత్ యాదవ్ హత్యలో పాల్గొన్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని , త్వరలోనే చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిని జైలుకు పంపించాలని వారు కోరారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేసి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు శాంతన్న యాదవ్, ఎంపీపీ వెంకటేష్ యాదవ్, యువత అధ్యక్షులు నాచ శ్రీనివాస్ యాదవ్ ,యాదవ సంఘం జిల్లా నాయకులు చందు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలజ్ఞాన తత్వాలు జాతికి అందించిన మహనీయుడు వీరబ్రహ్మేంద్రస్వామి

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** విశ్వకర్మల ఆరాధ్యదైవం,కాలజ్ఞాన తత్వాలు జాతికి అందించిన మహనీయుడు పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి గొప్ప కాలజ్ఞానీ అని భవిష్యత్తు వివరించి లోకకళ్యాణం కోసం కృషి చేశారని అన్నారు. జాతి, కులం మతం ప్రాంతం వర్ణం వంటివి లేవని అందరూ సమానమని ఆయన అన్నారు. గురుమిరెడ్డి లక్ష్మమ్మ, దూదేకుల సిద్దప్ప, హరిజన కుక్కన్న, బ్రాహ్మణ జయన్న వంటి అన్ని కులాల వారిని శిష్యులుగా తీసుకొని అందరూ సమానమని నిరూపించారని అన్నారు. వారు చెప్పిన విధంగానే కలియుగంలో జరిగిందని అన్నారు.

**- కార్యకర్తలకు తాను అండగా ఉంటా..** నాగవరం గ్రామానికి చెందిన నాయిబ్రహ్మన ఆశపాల కృష్ణయ్య ఇటీవల మరణించారు. తాను బి.ఆర్. ఎస్ పార్టీ కార్యకర్త అయినందున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి మేరకు పార్టీ నుంచి భీమా క్రింద 2లక్షల రూపాయలు మంజూరు చేయించారు.ఈ చెక్ ను ఆయన భార్య నాగమ్మ కు శుక్రవారం మాజీ మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నరేష్, సయ్యద్ , జమేల్, మోహన్, ప్రేమ్ కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు, ఎన్.రమేష్, జోహేబ్, హుస్సేన్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757